మీ వార్త మాకు పంపండి: 92949 92992

04.07.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 78

TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

కాంప్లిమెంటరీ కాపీ ▶ www.telanganacapitalnews.com

పేజీలు 05



తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఎక్స్‌క్లూజివ్

## అయ్యోరుకుంట మాయంపై.. సర్వేకు ఆదేశించిన తహశీల్దార్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** తెలంగాణ క్యాపిటల్‌లో 'అయ్యోరుకుంట మాయం' శీర్షికన వచ్చిన కథనంపై అధికారులు కదిలారు. బుధవారం మండల తహశీల్దార్ భాస్కర్ ఆదేశాల మేరకు గుండి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 21లో మోకాపై వచ్చి సర్వే చేశారు. దీనిపై తహశీల్దార్‌ను వివరణ కోరగా ఇప్పటికే ఆ సర్వే నంబర్లో ఉన్న వారందరికీ నోటీసులు ఇచ్చామని గతంలో, ఇప్పుడున్న దస్తావేజులు పరిశీలించి అనౌన్స్మెంట్ చేస్తామని అన్నారు. ప్రభుత్వ భూమి ప్రైవేట్ వ్యక్తుల పాలు కాకుండా అధికారులు చూడాలని ఆ రెవెన్యూ పరిధి గ్రామస్తులు కోరుతున్నారు.

### ప్రతి ఇంటి నుంచి

## ఒక ఇన్నోవేటర్ తయారు కావాలి..



- **నూతన ఆవిష్కరణలకు కరీంనగర్ జిల్లా వేదిక కావాలి..**
- **కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**తెలంగాణ క్యాపిటల్ ప్రతినిధి కరీంనగర్:** ప్రతి ఇంటి నుంచి ఒక ఇన్నోవేటర్ తయారు కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. నూతన ఆవిష్కరణలకు కరీంనగర్ జిల్లా వేదికగా నిలవాలని సూచించారు. బుధవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం పై అధికారులతో జిల్లా కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. చదువు వయస్సుతో పనిలేదని, ప్రతి ఒక్కరూ ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. విద్యాశాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు పాఠశాలలతో పాటు గ్రామాల్లో ఈ కార్యక్రమం పై విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రస్తుత సంవత్సరంలో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలతో తమ ప్రతిభకు పదును పెట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని పేర్కొన్నారు. ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణుల ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలతోపాటు తదితర ఆవిష్కరణలను ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. వాటికి సంబంధించిన ప్రదర్శనకు గల రెండు నిమిషాల వీడియో, ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫోటోలు, 100 పదాలతో రాసి ఆసక్తి గల వారు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నంబర్ 9100678543 కు పంపాలని సూచించారు. వృత్తి, ఊరు పేరు, జిల్లా పేరుతో వివరాలతో ఆగస్టు 5వ తేదీలోగా పంపించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఈఓ జనార్దన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, డీపీఓ రవీందర్, డీఆర్డిఓ శ్రీధర్, ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రావు, ఎన్ వై కే కోఆర్డినేటర్ రాంబాబు, ఈడీఎం శ్రీరామ్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## కష్టపడిన వారందరికీ మళ్లీ పదవులు

- **ప్రజాసమస్యలపై నిరంతరం పని చేయాలి**
- **కోహెడ మండల పరిషత్ సభ్యులను సన్మానించిన మంత్రి పొన్నం**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోహెడ:** సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ సభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న మండల ప్రజా పరిషత్ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా జీవితంలో ఐదు సంవత్సరాలు పదవి బాధ్యతలు పూర్తి చేసుకున్న ఎంపిపి,జడ్పీటిసి, ఎంపిటిసి లకు అభినందనలు తెలిపారు. రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఎది శాశ్వతం కాదనీ, ఐదు సంవత్సరాలు ఎంపిటిసి గా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో వచ్చి, ప్రజాస్వామ్య బద్ధంగా కొన్ని కార్యక్రమాలు చేసి, కొన్ని చేయకపోవచ్చునీ, అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు. చట్ట సభల్లో కేటాయించబడ్డ నిధులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు చేరవేసే వేదిక మండల ప్రజా పరిషత్ అని, ఎన్నికల్లో మనం పని చేసిన దానికి అది నిదర్శనంగా ఉంటుందన్నారు. మళ్లీ అందరూ ప్రజా ప్రతినిధులుగా రావాలని కోరుకుంటున్నన న్నారు. కష్టపడిన వారందరికీ మళ్ళీ అవకాశాలు వస్తాయని, తాను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు లోపల కొట్టుకున్న బయట కలిసి ప్రజా సమస్యల పై కలిసి మాట్లాడే వాళ్ళమని, అదే ప్రజాస్వామ్య విలువ అన్నారు. తనకు మంత్రులతో ఉన్న సాన్నిహిత్యంతో అన్ని పనులు చేయాలని కృషి చేస్తున్ననన్నారు. పదవి కాలం పూర్తి చేసుకున్న మండల ప్రజా పరిషత్ సభ్యులు మళ్ళీ రాజకీయంగా మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పలువురు ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అల్ఫోర్స్‌లో రెయిన్‌బో ఉత్సవాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** ప్రాథమిక దశ విద్య చాలా ముఖ్యమైనదని, నిర్మాణాత్మకమైనదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ ఆకర్షణీయంగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ రెయిన్‌బో ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సృజనాత్మకంగా విద్యనందించడానికై పాఠశాలలో వివిధ పద్ధతులను అమలుపరుస్తున్నట్లు మరియు విజయం సాధిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల్లో నూతనోత్తేజం కలుగుతుందని మరియు విద్య నేర్చుకుందామని ఆసక్తి ఉంటుందని చెప్పారు. పాఠశాల విద్య ప్రణాళికలో భాగంగా నేడు సప్తవర్ణంలో విద్యార్థులకు రెయిన్బో గూర్చి చాలా గొప్పగా మరియు చక్కగాబ భోదించడం జరిగినదని చెప్పారు. ప్రత్యేకంగా చిన్నారులకు ఈ పద్ధతులు చాలా ఆమోదయోగంగా ఉండడమే కాకుండా వారు విషయాలను సులభంగా నేర్చుకుంటారని తెలిపారు. చిన్నారులు ప్రదర్శించిన 'రెయన్బో ఇజ్ మై బెస్ట్ ఫ్రెండ్, ఓ రెయన్ ఓహో రెయన్ నృత్యాలు చాలా ఆలోచింపచేశాయి. ప్రాంగణాన్ని వివిధ రంగు రంగుల వస్తువులతో చక్కగా అలంకరించి పండుగ వాతావరణాన్ని తలిపించారు. చక్కటి ప్రదర్శనను కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట్ లీకేజీకి ప్రధాని బాధ్యత వహించాలి

- 24లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలి
- నేటి బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం
- సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** దేశంలోనే అత్యున్నతమైన మెడికల్ విద్య ఎంట్రన్స్ పరీక్ష నీటును లీకేజీ చేసి ఒకే సెంటర్లలో 67 మందికి ఫస్ట్ ర్యాంకు వచ్చే విధంగా విహార నడిపిన నేషనల్ టెస్ట్ ఏజెన్సీ వెంటనే రద్దు చేయాలని, వారిని అరెస్టు చేసి క్రిమినల్ కేసు పెట్టాలని, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రేపు విద్యార్థి యువజన సంఘాలు నిర్వహించే బందును దేశవ్యాప్తంగా విజయవంతం చేయాలని కోరారు. జూన్ 4 విడుదల చేసిన నీట్ పరీక్ష ఫలితాలలో అనేక తప్పులు ఉన్నాయి దేశంలోనే అత్యంత ఉన్నతమైన ఎగ్జామ్ నీట్ కోట్ల రూపాయలకు పేపర్ నమ్ముకుని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు మోడీ ప్రభుత్వంలో అనేక లీకులు జరిగినాయి అని అన్నారు. విద్యార్థి యువజన సంఘాలు దేశవ్యాప్తంగా బందు నిర్వహిస్తున్నాయి ఆ బందుకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా జిందాం ప్రసాద్, నాయకులు లక్ష్మయ్య, లంక ఆంజనేయులు పాల్గొన్నారు.



### 15 సంవత్సరాల క్రితం మూతపడిన

## పాఠశాల పున:ప్రారంభం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి** ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బెజ్జంకి మండలంలోని పోతారం గ్రామంలో గత 15 సంవత్సరాల క్రితం మూతబడిన ప్రభుత్వ పాఠశాలను బుధవారం పున ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా డిఇవో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు ఏకరూప దుస్తులను, పంపిణీ చేయడం జరిగింది. పోతారం గ్రామానికి చెందిన, బెజ్జంకి బాలికల పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న రాములు పాఠశాల అవసరాల కొరకు 5000 రూపాయలను ఇవ్వగా , డిఇవో ఆ ఉపాధ్యాయున్ని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో పది మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందని, ఒక ఉపాధ్యాయుడిని , డిప్యూటేషన్ పై నియమించినట్లు డి ఈ వో తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బెజ్జంకి ఎంపీడీవో లక్ష్మప్ప, సెక్టోరల్ ఆఫీసర్ భాస్కర్, ఎంపీఓ విష్ణువర్ధన్ , ఏం.ఎన్. ఓ మహతి లక్ష్మి, బెజ్జంకి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి రేణుక, పంచాయతీ కార్యదర్శి జ్యోతి పాల్గొన్నారు.



## ప్రధాన రోడ్డే.. ప్రధాన సమస్య..

- చినుకు పడితే ఈ దారంతా గోదారే..
- ప్రత్యేక అధికారులు స్పందించాలని కోరుతున్న వాహనదారులు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** చిన్నపాటి చినుకులు పడితే చాలు ఈ దారంతా గోదారిమలై దర్శనమిస్తుందని, ప్రధాన రహదారి వెంబడే పరిస్థితి ఇలా ఉంటే వచ్చే పోయే అధికారులకు సమస్య కనిపించడం లేదా అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. రామడుగు మండలంలోని చిప్పకుర్తి నుండి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారిలో గ్రావిటీ కాలువ వంతెన దాటగానే ఆ దారిలో ఒక పెద్ద గుంత మాదిరి ఏర్పడి చిన్నపాటి వర్షానికి ఆ కుంటలో వర్షపు నీరు ఆగేసరికి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. రోడ్డు దాటడానికి వాహనదారులు నరకయాతన పడుతున్నామని వాపోతున్నారు. ప్రధాన రహదారి ఇలా ఉంటే గ్రామాలలో రోడ్ల పరిస్థితి ఏంటని ప్రత్యేక అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సమస్యపై దృష్టి సాధించి కుంటగా ఏర్పడిన రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

## ఉద్యోగుల సాధారణ బదిలీలకు అనుమతి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ఉద్యోగుల సాధారణ బదిలీలకు తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు బదిలీలపై కొనసాగుతున్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థికశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జులై 5 నుంచి 20 వరకు బదిలీల షెడ్యూలు ప్రకటించింది. ఈ ఏడాది జూన్ 30 నాటికి ఒకే చోట నాలుగేళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయన్నట్టు వెల్లడించింది. రెండేళ్లు కూడా పూర్తి కాని ఉద్యోగులను బదిలీ చేయరాదని జీవోలో పేర్కొన్నారు. కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగులను బదిలీ చేయనున్న ప్రభుత్వం వితంతువులు,స్పౌజ్, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రాధాన్యమివ్వనున్నారు. వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగుల ఆప్షన్లను స్వీకరించి బదిలీలు చేయనున్నారు. జులై 5 నుంచి 8 వరకు ఉద్యోగ సంఘాలతో చర్చించి ఖాళీలు, కచ్చితంగా బదిలీ చేయాల్సిన ఉద్యోగుల వివరాలను వెల్లడిస్తారు. 9 నుంచి 12వ తేదీ వరకు ఉద్యోగుల నుంచి ఆప్షన్లు స్వీకరిస్తారు. జులై 13 నుంచి 18 వరకు ఉద్యోగుల బదిలీల దరఖాస్తుల పరిశీలించి 19, 20 తేదీల్లో ఉద్యోగుల బదిలీల ఉత్తర్వుల జారీ చేస్తారు. 21 నుంచి ఉద్యోగుల సాధారణ బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు పేర్కొన్నారు.



## ప్రెస్‌క్లబ్ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తంగళ్లపల్లి:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నూతన తంగళ్ళపల్లి మండల ప్రెస్ క్లబ్ భవనాన్ని ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారు స్థానిక నాయకులతో కలసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.



## విప్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఈఓ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** వేములవాడ రాజన్న ఆలయ ఈఓగా నూతనంగా పదవి బాధ్యతలను స్వీకరించిన నేపథ్యంలో బుధవారం క్యాంపు కార్యాలయం లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని కలిసి స్వామివారి కండువాతో సత్కరించి లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీరాములు ఆలయ ఉద్యోగులు ఉన్నారు.



## రాజన్నను దర్శించుకున్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** శ్రీ రాజరాజేశ్వర స్వామిని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కౌన్సిలర్ ఇప్పప్పుల అజయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, బిసి సెల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు అంబాటి చంద్రశేఖర్,నాయకులు పోతుగంటి వెంకన్న, పల్లకొండ అమర్, ఇన్నారం సాగర్, గుర్రం తిరుపతి, నాగుల మహేష్, ఖమ్మం గణేష్, తదితరులు ఉన్నారు.

# నీట్ పరీక్షను బేషరతుగా రద్దుచేయాలి

### భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చేనేత విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేయాలని నీట్ పరీక్ష లీకేజ్ కు కారణమైన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ వెంటనే జరిపించాలని డిమాండ్ చేశారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు విద్యార్థులను రక్షించాల్సింది పోయి బక్షిస్తున్నారని జూన్ 14న విడుదల కావలసిన ఫలితాలు జూన్ 4న విడుదల చేయడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. బిజెపి పాలిత మూడు రాష్ట్రాలలోనే ఈ లీకేజీ జరిగిందని ఆరోపించారు. మోడీ గారికి విద్యార్థుల పైన చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో నీట్ పై చర్చ పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. అంతేకాకుండా వెంటనే నీట్ పరీక్ష నిర్వహించిన ఏజెన్సీని రద్దు చేయాలని దానికి కారకులైన వారి పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . మోడీ కానీ ఎన్డీఏ ప్రభుత్వం కానీ ఇంతవరకు దానిపైన మాట్లాడకపోవడం చాలా దురదృష్టం అని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా పక్క రాష్ట్రమైన తమిళనాడు సీఎం స్టాలిన్ చట్టసభలో తీర్మానం ఎలా చేశారో మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నీట్ పరీక్ష రద్దు వ్యవహారంపై తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని డిమాండ్ చేశారు . దేశవ్యాప్తంగా 23 లక్షల మంది పేద బలహీన బడుగు వర్గాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎంతో ఆశ కొద్ది అప్పులు చేసి మరీ కోచింగ్ తీసుకొని ఎగ్జామ్ రాస్తే దేశంలో ఇలాంటి లీకేజీలు జరగడం చాలా శోచనీయం అని, వెంటనే దీనికి కారణమైన వారిపైన కఠిన చర్యలు తీసుకొని మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని నీట్ ఎగ్జామ్ ను రద్దు చేయాలని, ఈ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల పక్షాన భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,నాయకులు ఒగ్గు అరవింద్, కోడం వెంకటేష్,నడిగట్ల సందీప్,వావిలాల సాయి, నరేష్,తిరుపతి,భాను,శ్రీనివాస్, దాదాపు గా 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా డిక్షనరీలు పంపిణీ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బోయినిపల్లి:** వెంకట్రావుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విశ్రాంత మండల విద్యాధికారి చెన్న మాధవుని రామరాజు ఈ విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి విద్యార్థులకు మరియు ప్రైవేటు పాఠశాల నుండి ఈ పాఠశాలకు కొత్తగా జాయిన్ అయినా ఇరవై మంది విద్యార్థులకు సుమారు నాలుగు వేల విలువ గల ఇంగ్లీష్ డిక్షనరీలు(ఆంగ్ల నిగంటువులు )తోపాటు విద్యార్థులం దరికీ పెన్నులు ఉచితంగా ప్రధానోపాధ్యాయులు తిరుపతి సమక్షం లో అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య విద్యార్థులకు పొందుతుందని రామరాజు పేర్కొన్నారు ఉపాధ్యాయులు నరసయ్య, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎంపీటీసీలకు సన్మానం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట మండల వైస్ ఎంపిపి సుదగోని శ్రీనాథ్ గౌడ్ తో పాటు నలుగురు ఎంపిటిసిలు తీగల పుష్పలత నాగయ్య గౌడ్, దొమ్మాటి కిషోర్ గౌడ్,గొట్టిపర్తి పర్శరాములు గౌడ్, నాయిని స్రవంతి రమేష్ గౌడ్ ఐదేళ్ల పదవీ కాలం పూర్తియిన సందర్బంగా బుధవారం మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్జల రాజశేఖర్ గౌడ్, కొయ్యాడ రాజయ్య గౌడ్, దొడ్ల దేవేందర్ , ముంజ భాస్కర్, కొయ్యాడ భాస్కర్, అంతటి శ్రీనివాస్, ముంజ భూపతి, లింగయ్య,మల్లయ్య, నారాయణ , నేరెళ్ల శ్రీనివాస్, నాయిని తిరుపతి, రవీందర్, అనిల్, హరీష్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పేరుకే బదిలీ పనిచేసేది మాత్రం పాత చోటే..

రిలీవర్ లేక ఆందోళనలో ఎస్‌జిటి ఉపాధ్యాయులు

# ఎస్జీటీల బదిలీల బాధ




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** రాష్ట్రంలో 50,808 మంది ఎస్జీటీలు(సెకండరీ గ్రేడ్ టీచర్లు) పని చేస్తుండగా, సోమవారం 25,036 మంది బదిలీ అయ్యారు. అంటే 50శాతం టీచర్లకు స్థానచలనం కలిగింది. కానీ రిలీవర్ పేరుతో దాదాపు సగానికి పైన ఎస్జీటీ ఉపాధ్యాయులు పాత పాఠశాలలోనే ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఎంతో ఆశగా చూస్తున్నా ఉపాధ్యాయుల బదిలీల పదోన్నతులను విజయవంతం గా పూర్తి చేసింది. కానీ ఆ సంతోషం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాత్రం లేదు. దీని కారణం ఏమిటంటే ప్రభుత్వం చేపట్టిన 19,897 పదోన్నతులలో పండితులు పీఈటీలు 10,456 పోస్టు తర్వాత మిగిలినవి 9,441 మంది ఎస్జీటీలు స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందారు. తర్వాత చేసిన అంతర్గత హేతుబద్ధీకరణ కారణంగా జీరో స్కూల్లో ఉన్న 1,609 పదిలోపు 431, 40 లోపు 388, 60లోపు 196 ఉపాధ్యాయుల పోస్టులను హేతుబద్ధీకరణ పేరుతో బదిలీలలో చూపెట్టకుండా ఉన్నారు. దీని ద్వారా 2,624 పోస్టులు హేతుబద్ధీకరణ చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా పదోన్నతుల ద్వారా 9,941 మంది ఖాళీలు ఏర్పడితే అంతర్గత హేతుబద్ధీకరణ ద్వారా 2,624 మంది మందిని భర్తీ చేసింది.

1,739 పాఠశాల లను మూసివేసింది. ఇలా చేసినను ఇంకా తెలంగాణ రాష్ట్రంలో 6,817 మంది సెకండియర్ గ్రేడ్ ఉపాధ్యాయులు పాఠశాలలో అవసరం ఉన్నది. మరో అత్యంత ఆశ్చర్యానికి గురి చేసే విషయం ఏమిటంటే బదిలీ పొందిన స్థానానికి వెళ్ళుటకు ఎస్జీటీ ఉపాధ్యాయులకు జీవో నెంబర్ 17 పాటిస్తున్న అధికారులు, మొన్నటి ఉపాధ్యాయ బదిలీల్లో మాత్రం విద్యార్థులు ఉన్న పెరిగిన పాఠశాలలో సంఖ్యకు తగినట్టుగా ఉపాధ్యాయులను తీసుకోవడానికి జీవో ఎంఎస్441 నెంబర్ 17 కనీసం పరిగణలోకి తీసుకోకపోవడం బాధాకర విషయం. ప్రభుత్వం నిర్వహించిన ప్రస్తుత బదిలీలలో బదిలీ పొందిన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను రిలీవర్ పేరుతో మరియు రేషనలైజేషన్ నిబంధనలతో విడుదల చేయకపోవడం దారుణమని, ప్రభుత్వం నిర్వహించిన బదిలీలు ఎందుకు పనికి రాకుండా పోతున్నాయని వెంటనే విద్యా వాలంటీరీలను నియమించి బదిలీ పొందిన వారిని రిలీవ్ చేసి న్యాయం చేయాలని ఈ విధంగా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# ఎంపీటీసీల వీడ్కోలు సమావేశం




సమావేశంలో సమస్యలు చెప్పుకున్న అధికారులు

బిత్తరపోయిన అధికారులు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** ఎంపీటీసీ ల పదవి కాలం జూన్ 3 తో ముగిస్తుండడంతో రామడుగు మండలం లోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపీటీసీలకు వీడ్కోలు సమావేశం ఎంపీపీ జవ్వాజి హరీష్ అధ్యక్షన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాజకీయం అనేది కత్తిమీద సాములంటిదని గ్రామాలలో అభివృద్ధి విషయంలో కొన్ని సార్లు అధికారులతో గొడవలు పెట్టుకున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు. అట్టి వాటిని పెద్ద మనసుతో చూస్తారని కోరారు. అలాగే ఎవరు ఏ పార్టీలో ఉన్నారని చూడకుండా ప్రజల సమస్యలనే దృష్టిలో ఉంచుకొని పథకాలను ప్రజలకు చెరవేయడంలో కష్టపడి పని చేశామని అన్నారు. అనంతరం ప్యాక్స్ చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అందరూ రాజకీయమే కాదు జీవితం కూడా ఒక చదరంగం లాంటిదే అని అన్నారు. 5 సంవత్సరాలు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేశారని, అలాగే భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవ చేసే అవకాశం రావాలని అన్నారు. ఇందులో కొందరు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామాలలో పెండింగ్ పనులు అలానే ఉన్నాయని, బిల్లులు కూడా అలాగే ఉన్నాయని సన్మాన సభలో సమస్యలు తెలపడంతో అధికారులు బిత్తర పోయారు. ఈ కార్యక్రమంలో అతి చిన్న వయసులో ఎంపీపీ సీటులో కూర్చున్న జవ్వాజి హరీష్ ను అభినందించారు. అనంతరం ఎంపీటీసీ లకు సన్మానం చేశారు.

# సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతు





**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** మానకొండూరు నియోజకవర్గం బెజ్జంకి మండలంలోని వడ్లూరు గ్రామం నుండి కొండాపూర్‌కు వెళ్లే రోడ్డు వర్షాలకు గుంతల మయంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు వడ్లూరు గ్రామ వాస్తవ్యులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా, తాత్కాలిక మరమ్మతుల కొరకు గాను తన సొంత ఖర్చులతో రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినారు. బుధవారం ఎమ్మెల్యే తన సొంత డబ్బులతో టిప్పర్ సాయంతో తాత్కాలికంగా మట్టి రోడ్డును వేయించడం జరిగింది. ఎన్నో రోజులుగా పెండింగ్ లో ఉన్న తారు రోడ్డు నిర్మాణానికి గాను నిధులు సైతం ఇవ్వగలనని గ్రామస్తులకు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ రోడ్డు నిర్మాణం ద్వారా వడ్లూరు, కాసింపేట, పారువెల్ల, గాలిపెల్లి, మాదాపూర్ గ్రామస్తులు కరీంనగర్ జిల్లా కేంద్రానికి వెళ్లడానికి సౌకర్యంగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. రోడ్డు నిర్మాణ కార్యక్రమంలో పులి రమేష్, రాసూరి మల్లికార్జున్, పల్లె గంగారం, గాదం మల్లికార్జున్, పులి సంతోష్, కుక్కల స్వామి, బెజ్జంకి అనిల్, పైడిపాల మల్లేశం తదితరులు ఉన్నారు.

## కౌశిక్ రెడ్డి పై కొత్త చట్టంలో కేసు నమోదు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, హుజురాబాద్:** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు అయింది. భారత్ న్యాయ సంహిత చట్టంలో కేసు నమోదు అయిన మొట్టమొదటి ఎమ్మెల్యేగా పాడి కౌశిక్ రెడ్డి రికార్డు సృష్టించారు. మంగళ వారం జడ్పీ సమావేశంలో ఎమ్మెల్యే వ్యవహారించిన తీరుపై ఫిర్యాదు చేశారు. జడ్పీ సిఈవో, కలెక్టర్ పమేలా సత్పతి బయటికి వెళ్ళే సమయంలో ఎమ్మెల్యే కౌషిక్ రెడ్డి అడ్డుకున్నారు. ఈ నేపథ్యలోనే భారత్ న్యాయ్ సంహిత యాక్ట్ ప్రకారం సెక్షన్ 221,126 (2) ల హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు అయింది. బీఎన్ఎస్ చట్టం అమలు లోకి వచ్చిన రెండవ రోజే హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు అయింది. కాగా మంగళ వారం కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశంలో కౌశిక్ రెడ్డి విశ్వరూపం చూపిం చారు. డీఈఓను సస్పెండ్ చేయా లంటూ నిరసన తెలిపారు. ఒక ఎమ్మెల్యేగా ఎడ్యుకేషన్ అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించే అర్హత మాకు లేదా? అని ప్రశ్నించారు.

## ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు
# ఘన సన్మానం



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** వేములవాడ అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవో శ్రీధర్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ జడ్పిటిసి లకు ఘన సన్మానం చేశారు. గురువారంతో వీరి పదవి కాలం ముగుస్తునందున ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు, జడ్పిటిసి మ్యాకల రవి ని ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ప్రజాప్రతినిధులు భావోద్వేగానికి లోనయ్యారు.

## రామడుగు ఎస్ఐపై డీజీపీకి ఫిర్యాదు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** రామడుగు మండల ఎస్సై సురేందర్ పై డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి, శంకర్ తెలిపారు. వెలిచాల గ్రామానికి చెందిన కుతాడి కనకయ్యను పోలీస్ స్టేషన్లో చిత్రహింసలకు గురి చేసినందుకు గాను బుధవారం ఆయనపై డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కనకయ్య ఏదేని నేరం చేసిన చట్ట ప్రకారం రిమాండ్ కు తరలించాలి గాని అధికారాన్ని చేతులకు తీసుకొని ఎరుకలి కులానికి చెందిన కనకయ్యను చిత్రహింసలకు గురి చేయడం చాలా బాధాకరమని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసు ముసుగులో పోలీస్ స్టేషన్లో చిత్రహింసలకు గురిచేసిన ఎస్సై పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిజిపిని కోరామని తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్ బహూకరణ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** మండల కేంద్రం బెజ్జంకికి చెందిన హైకోర్టు న్యాయవాది, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్, లయన్ ఎలుక రవీంద్ర ప్రసాద్ జన్మదిన సందర్భంగా ఆయన బెజ్జంకి మండలంలోని గూడెం గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రానికి తన జన్మదినం సందర్భంగా ఫ్యాన్‌ను బహూకరించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాబుద్దీన్‌ను శాలువాతో సన్మానించడం జరిగింది. పాఠశాల విద్యార్థులు అందరికీ స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేశారు. తాను ప్రిన్సిపాల్‌గా పనిచేసే న్యాయ కళాశాలలో పేదలకు దుస్తులను పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అపన్న హస్తం అందించడమే తన అదృష్టంగా భావిస్తున్నానని, తనకు అవకాశం రావడం సంతోషంగా ఉందని, లయన్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిసిఎస్ పుల్లూరి ప్రభాకర్, బాబాయి మాత, పాఠశాల ఉపాధ్యాయులు షాబుద్దీన్, రమణారెడ్డి, అంగన్వాడీ టీచర్, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.



## ఎంపీటీసీకి ఘనంగా వీడ్కోలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి:** ఎంపీటీసీగా పదవీ వివరణ చేయబోతున్న గుగ్గిళ్ళ, గాగిల్లాపూర్ గ్రామాల ఎంపీటీసీ కొబ్బరి మల్లేశం గౌడ్ ను గాగిలాపూర్ గ్రామస్తులు పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం తాజా మాజీ సర్పంచ్ అన్నాడి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరగగా, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మర వేణి వెంకటేశం, వార్డు సభ్యులు నేరెళ్ల లక్ష్మణ్, సొల్లు బాలయ్య, అన్నాడి శ్రీనివాసరెడ్డి, అన్నాడి తిరుపతిరెడ్డి, బద్దం రమణారెడ్డి, కల్లేపల్లి శ్రీనివాస్, గున్నా అంజయ్య, కాచం వెంకటేశం పాల్గొన్నారు.

# ఎంపీటీసీలకు వీడ్కోలు పలికిన అధికారులు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** ఎంపీటీసీల పదవి కాలం ముగియడంతో వేములవాడ పట్టణంలోని అర్బన్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీలకు అధికారులు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీలు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు అధికారులు ప్రజాప్రతినిధులం అందరం అంకిత భావంతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలకపాత్ర పోషించామని అన్నారు. పార్టీలు వేరైనా ఎంపీటీసీలమందరం ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేసామని తెలిపారు. అనంతరం ఎంపీఓ శ్రీధర్ ఆధ్వర్యంలో ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు, జడ్పిటిసి మ్యాకల రవి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు భావోద్వేగానికి గురయ్యారు.



# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గాలి పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ, ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం జరిగింది. బదిలీపై వెళ్లిన తూముకుంట నరేందర్ రెడ్డి, కటకం రజిత లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పావని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పద్మా శ్రీనివాస్, ఉపాధ్యాయులు అశోక్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, రమేష్, వనరాజు, బాబు కొమురయ్య వేణు సుజాత, పద్మ, సునీత, యాద రవి, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట ఎంపీపీకి ఆత్మీయ వీడ్కోలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వుట్కూరి వెంకటరమణారెడ్డి ఆత్మీయ వీడ్కోలు సమావేశాలని ఈరోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీ సభ్యులు ,పాత్రికేయులు ఎంపీడీవో కార్యాలయం అధికారులు, సిబ్బంది విచ్చేసి ఎంపీపీని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలం పాటు ఇల్లంతకుంట మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అదేవిధంగా ప్రజా సమస్యలే లక్ష్యంగా వాటి పరిష్కారం కోసం కృషి చేసానని పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయం సిబ్బందిని సన్మానించి దుస్తులను అందజేశారు. ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీటీసీ సభ్యులు తీగల పుష్పలత



నాగయ్య గౌడ్ ,నాయిని స్రవంతి రమేష్ గౌడ్ ,కాత సుమలత మల్లేశం, అధికారులు, సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు**

ఇల్లంతకుంట ఎంపీపీ రమణారెడ్డిని ప్రెస్‌క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి సన్మానం చేసినారు. కార్యక్రమంలో ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మారపాక అనిల్ కుమార్, బొల్లం పరుశురాం, బట్టు శ్రీనివాస్, పెద్దూరు శ్రీనివాస్, కంటం పరశరాములు, రాకం సుమన్, మామిడి కమలాకర్, దయ్యాల సురేష్, చేరాల రాజు, శంకర్, కుండ రవీందర్, మహేష్, అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ హుస్నాబాద్ మండలాలను కరీంనగర్‌లో కలపాలి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోహెడ:** హుస్నాబాద్, కోహెడ మండలాలను తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపాలని కోరుతూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను కోహెడ మండల బిజెపి అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, కోహెడ ఎంపీటీసీ ఖమ్మం స్వరూప విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా కరీంనగర్ జిల్లాలో కోహెడ, హుస్నాబాద్ మండలాలను కలపాలని మంత్రిని కోరగా తప్పకుండా కరీంనగర్ లో కలుపుదామని మంత్రి చెప్పడం పట్ల మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిరిసిల్ల సిఐల బదిలీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** సిరిసిల్ల సిఐడిగా పని చేస్తున్న ఇరువురికి స్థానచలనం జరిగింది. సిరిసిల్ల టౌన్ సీఐ గా కస్పరాజు కృష్ణ , సిరిసిల్ల రూరల్ సీఐగా మొగిలీ లను నియమిస్తూ మల్టీ జోన్ -1 ఐజి ఉత్తర్వులు జారీచేశారు . ఇప్పటివరకు టౌన్ సీఐ గా పనిచేసిన రఘుపతి , రూరల్ సీఐ గా పనిచేసిన సదన్ కుమార్ లను ఐజి కార్యాలయానికి అటాచ్ చేయడం జరిగింది.



## ఎంపీపీని సన్మానించిన వెంకట్రావుపల్లె గ్రామస్తులు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట మండలం ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డిని వెంకట్రావుపల్లె గ్రామస్తులుమరియు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంద సుశీల-లింగం, మాజీ ఉపసర్పంచ్ బాల గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనాకరాజు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తంగళ్లపల్లిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోహెడ:** రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజక వర్గం లోని నాలుగు గురుకులాలు ఉండే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మండలం లోని తంగళ్ళపల్లి గ్రామం లో ఏర్పాటు చేస్తున్నట్లు బుదవారం వెల్లడించారు. ఈ ప్రకటన పట్ల కోహెడ మండలం లోని తంగళ్ళపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్, బండి పెల్లి నారాయణ గౌడ్, అర్చనపెల్లి మునీశ్వర్ పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.




## ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శేషాద్రిని రెడ్డి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** వేములవాడ సబ్ డివిజన్ నూతన ఏఎస్పీగా శేషాద్రిని రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ వీర ప్రసాద్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఎస్ఐలు అయినా మారుతి, పృథ్వీరాజ్ గౌడ్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. వేములవాడ సబ్ డివిజన్ కు వస్తున్న మొదటి ఎస్పీగా అందులోను మహిళా గా శేషాద్రిని రెడ్డి రికార్డు సృష్టించారు. వేములవాడ సబ్ డివిజన్ ఏర్పాటైన 2016 నుండి నేటి వరకు ఇక్కడ డీఎస్పీలుగా విధులు నిర్వహించిన వారందరూ నాన్ ఐపీఎస్ లే. కానీ తొలి మహిళాగా గతానికి భిన్నంగా సబ్ డివిజన్కు తొలి ఐపీఎస్ ను కేటాయించడం అట్లా పలువురు ప్రభుత్వానిపై హర్షం వ్యక్తం చేశారు.